# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సారస్వత పత్రిక

# TELUGU JYOTHI

*A Literary Magazine from The Telugu Fine Arts Society, Inc.*





పాఠకులకు సంక్రాంతి, నూతన సంవత్సర శుభాకాంక్షలు

Non-Profit
Org.
Permit 55

ADDRESS,CORRECTION REQUESTED

జనవరి 1985
January 1985

# తెలుగుజ్యోతి

తెలుగు కళాసమితి ద్వారా వెలువడుచున్న సాహిత్య పత్రిక

సంపుటి 2: జనవరి 1985 సంచిక: 1

**The Telugu Fine Arts Society, Inc.**
(A Not for Profit Corporation)
77 Hillcrest Avenue, Morristown, N.J. 07960

తెలుగు కళాసమితి



**Board of Trustees**
**1984 - 1986**

*President*
Dr. Rama K. Jonnada
(201) 267-1764

*Vice President*
Mrs. Bharathi Kondisetti
(201) 328-0759

*Secretary*
Mr. Ram A. Manchi
(212) 232-1956

*Treasurer*
Dr. Muralikrishna Akkapeddi
(201) 267-7424

**Committee Chairpersons**

*Cultural*
Mrs. Vijaya Chalikonda
(201) 873-2420

*Educational*
Mr. Sankara Rao Polepalli
(201) 445-3279

*Literary*
Dr. K.V. Rao
(212) 886-4647

*Philanthrophic*
Dr. Raja Rao Bandaru
(201) 821-4268

*Social*
Mrs. Jagadamba Bangaru
(201) 780-2292



Editor:
Dr. Kidambi Raghunath
1 Wood Lake Drive
PISCATAWAY, NJ 08876
(201) 463-0876


....


WE ACKNOWLEDGE WITH THANKS THE EDITORS OF ANDHRA JYOTHI WEEKLY AND WISDOM MAGAZINES FOR ALLOWING US TO REPRINT MATERIAL FROM THEIR MAGAZINES.


—oOo—

## మా మాట

తెలుగు కళా సమితి, తెలుగు జ్యోతులకు ఒక ఏడాది నిండింది. గత 12 మాసములలో మా మీ యందరి సహాయ, సహకారములతో పెక్కు కళా సంబంధమయిన కార్యక్రమములను నిర్వహించగలిగాము. సంక్రాంతి, దీపావళి, ఉగాది కార్యక్రమములు, రెండు వన విహార కార్యక్రమములు సమర్పించాము. "అతిథి దేవుళ్ళు వస్తున్నారు", "మరుతి కుర్చీ" లాంటి సాంఘిక నాటకలు, "దీపావళి" వంటి పౌరాణిక నాటిక, కూచిపూడి నృత్యప్రదర్శన లేగాక కవులు, గాయకులు, శ్రీ బాలాంత్రపు రజనీ కాంత రావు గారికి సన్మానము, ఏర్పాటు చేయగలిగాము. ఇవేగాక ఉత్తర అమెరికా తెలుగు సంఘము సమర్పించిన శ్రీ వెంపటి చిన్న సత్యం కూచిపూడి నృత్యప్రదర్శన, శ్రీ ఈమని శంకరశాస్త్రి వీణ, శ్రీ ఎల్లా వేంకటేశ్వరరావు మృదంగ కార్యక్రమముల అఖండ విజయమునకు దోహదం గావించాము. ఇతర సంఘములతో కలిసి కార్యక్రమములను నిర్వహించాము. కర్ణాటక సంగీత సమాఖ్యతో కలిసి త్రిమూర్తి దినోత్సవము, SOUTH JERSEY MUSIC LOVERS తో కలిసి శ్రీ P.S. నారాయణ స్వామి గాత్ర కచ్చేరీలను ఏర్పాటు చేశాము.

ఈ సంవత్సరము మన యువజన సమాఖ్య మన ప్రమేయము లేకుండా చక్కటి కార్యక్రమములను నిర్వర్తించారు. తెలుగు జ్యోతి సర్వాంగ సుందరముగా రూపొందించ బడుతున్నది. ముందు ముందు మరిన్ని కార్యక్రమములను ఏర్పాటు చేయగలము. మీ సలహాలు మాకు కావాలి.

1985 మొదలవుతూనే మన దేశములో శ్రీ రాజీవ్ గాంధీ ప్రధాన మంత్రి పదవి స్వీకరించారు. మన యువతరమునకు ప్రతినిధియైన శ్రీ రాజీవ్ నాయకత్వమున మన దేశం సర్వతోముఖంగా అభివృద్ధి చెందగలదని ఆశిద్దాం. అలాగే మన సమితిలో యువతకు ప్రాముఖ్యతనిస్తున్నాము.

ఈ సంచిక నుండి మన తెలుగు జ్యోతి ఎక్కువ పేజీలతో వెలువడుతున్నది. రకరకముల వ్యాసములతో, చిత్ర కథలతో, ఇతిహాసిక ప్రహసనములతో, వ్యంగ్య చిత్రములతో, ఛలోక్తులతో, గేయములతో, యువతకు సంబంధించిన కబుర్లతో, ప్రశ్నోత్తరాలతో ఈ జ్యోతిని దేదీప్యమానంగా వెలిగించ వలయునని ప్రయత్నము. ఈ పత్రికను ఉత్తర అమెరికాలో నివసిస్తున్న తెలుగులకు, తెలుగేతరులకు, ఇతర దేశ వాసులకు కూడా అందించవలయునని మా సంకల్పము. తెలుగు కళా సమితి చందాదారులవుతే, సభ్యత్వము స్వీకరిస్తే ఈ సారస్వత సముదాయమును ప్రతి నెలా మీకు అందజేయగలము.

3 వ పేజీలోని సభ్యత్వపు దరఖాస్తును నింపి పంపడి. "పన్ను నిసుంకరాహిత్ తీర్మానమునకై" (TAX-EXEMPT STATUS) IRS కు దరఖాస్తు పంపాము. ఇంకొ రెండు నెలలో రావచ్చునని ఆశిస్తున్నాము. మీ మీ స్నేహితులను కూడా ఈ సంస్థలో చేర్పించండి. మీ అభిరుచులను ఆశయాలను మాకు అందజేయండి. తెలుగు కళా వ్యాప్తికి దోహదమొనర్చండి. మీ ప్రశ్నలకు మేము జవాబిస్తాం.

"ఎక్కడెక్కడెక్కడున్న తెలుగు సోదరా! ఒక్క తెలుగు పాట పాడరా!"

తెలుగు కళా సమితి.

---

PLEASE RENEW YOUR MEMBERSHIP
JOIN AND REAP THE BENEFITS OF UNITY

—

అట్టమీద బొమ్మ: "డూడూ డూ బసవన్న" – చిత్ర సంకలనం: శ్రీ కృష్ణ వేమూరి

# The Telugu Fine Arts Society, Inc.

**(A Not for Profit Corporation)**

తెలుగు కళాసమితి

TELUGU FINE ARTS SOCIETY

## MEMBERSHIP APPLICATION FORM

19___ - 19___( NEW/RENEWAL)

MEMBER: MR/MRS DR/MS ______________________
LAST FIRST

SPOUSE: MR/MRS DR/MS ______________________
LAST FIRST

CHILDREN/ DATE OF BIRTH ______________ ______________

ADDRESS: ______________________
NO./STREET/APT.NO.

______________________
CITY/STATE/ZIP CODE

PHONE: ______________________

OCCUPATION: ______________ ______________
MEMBER'S SPOUSE'S

I DO NOT HAVE ANY OBJECTION TO PUBLISH MY NAME/SPOUSE'S NAME/CHILDREN'S NAMES/CHILDREN'S AGES/ADDRESS/PHONE NO/ MY OCCUPATION/SPOUSE'S OCCUPATION IN YOUR ANNUAL MEMBERSHIP DIRECTORY.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

DATE______________ SIGNATURE______________

==========================================

MEMBERSHIP: ( ) LIFE $100 ( ) FAMILY $15/YR.
( ) SINGLE $10/YR. ( ) STUDENT $5/YR.

CHILDREN ABOVE 18 YEARS AND WORKING SHOULD OBTAIN SEPARATE MEMBERSHIP.

---

PLEASE MAIL CHECKS WITH THE APPLICATION FORM TO, TFAS, c/o
Dr. Muralikrishna Akkapeddi, 40 Whitewood Drive,
Morrisplains, NJ 07950. Phone: (201) 267-7424

---

Children of the members automatically becomes members of the TELUGU YOUTH ASSOCIATION.

మన సంస్కృతీ రక్షణకు, భావితరములలో వ్యాపింప జేయుటకు, తెలుగు కళాసమితి పాటు పడుతున్నది!!!

## BENEFITS TO MEMBERS OF TELUGU FINE ARTS SOCIETY

1. Receive our literary magazine "TELUGU JYOTI" every month, which contains: stories, cartoons, 20 interesting questions and answers, literary articles, poems and sonnets, important news about our mother land, description of mythological characters and stories, articles and essays depicting our cultural heritage especially directed towards the youth, art drawings, announcements about important events and many more.
2. Chance to participate in cultural events arranged by the society.
3. Annual membership directory to know about your friends and develop new acquaintances.
4. Opportunity to improve your telugu diction and teach to your offspring.
5. A forum to express your views and ideas for your betterment and that of your kin.
6. A medium to herald your achievements and those of your family.
7. A place to develop your artistic talents
8. Free advertisemnts/ announcements of important events in your life.
9. A means to foster friendship among your brothern and make them feel at home and wanted.

PLEASE JOIN AND SEE AND FEEL FOR YOURSELF THE ADVANTAGES UNIQUE TO YOU.

(212) 565-6516

OPEN 7 DAYS

ALI APPLIANCES, INC.

T.V.'S • MAJOR APPLIANCES ETC.
(110-220 VOLTS)
RETAIL • WHOLESALE • EXPORT
MAIL ORDER

35-62 73RD ST.
JACKSON HEIGHTS, NY 11372

# మకరసంక్రాంతి - ప్రాముఖ్యత - శ్రీమతి రాధికా శాస్త్రి*

RANDOLPH, NJ.

సంక్రాంతి, సంక్రమణము, సంకురాత్రి - యివి సంక్రాంతికి పర్యాయపదములు. పర్వములలో ప్రసిద్ధములయినవి యైదు - 1. అష్టమి, 2. చతుర్దశి, 3. కుహువు (అనగా చంద్రకళ యొక్క స్పర్శలేని అమావాస్య) 4. పూర్ణిమ, 5. రవిసంక్రాంతి. సంక్రాంతి పర్వదినములలో విశేషమైనది. పర్వములు అన్నీ పండుగలే. కానీ, నైష్ఠికులు అన్ని పర్వములను పాటిస్తే, సామాన్యులు సంక్రాంతి, అమావాస్య మున్నగువాటిని పాటిస్తారు. గ్రహణములు, సంక్రమణములు సూర్యగ్రహ సంచారమును బట్టి నిర్ణయింపబడును. రాశులు 12. ఒక్కొక్క రాశిలో సూర్యుడు ఒక మాసముండును. ఆ రాశిలో ప్రవేశించుటను సంక్రమణమందురు. సూర్యుడు మకరరాశిలో ప్రవేశించునట్టి పర్వము మకరసంక్రాంతి. సూర్యుడు దక్షిణముగా కర్కాటకరేఖ నుండి ప్రయాణమయి, మకరరేఖను చేరి ఉత్తరాభిముఖుడగును. ఇది ఉత్తరాయణ ప్రారంభము. ఇది ఆంగ్లమాసములలో జనవరి 12 లేక 13వ తేదీలలో వచ్చును. తెలుగు మాసముల లెక్క ఇది పుష్యమాసము. పుష్యలక్ష్మిని ఆహ్వానించే యీ మాసము ఆనందదాయకమైనది. వాతావరణములో కూడా యీ మాసములలోనే మార్పు కలుగును. ఆరునెలలుగా కష్టించి పండించిన ధాన్యము యిండ్లకు చేరును. పశువులకు గడ్డి పుష్కలముండును. కర్షకులకు ప్రధాన గ్రాసము లభించి, పొలముల పని రద్దీ లేక కాలము అనుభవయోగ్యమయి సంతోషముతోపాటు విశ్రాంతి కూడా కల్గును.

సంక్రాంతి నాలుగు పర్వదినములలో మొదటిది భోగి, 2. సంక్రమణము, 3. కనుమ, 4. ముక్కనుమ.

<u>భోగి</u>: భోగమనగా ఐశ్వర్యము. భోగము కలవాడు భోగి. 'భోగమ'నగా పాము పడగ యని కూడా అర్థము కలదు. ఐశ్వర్యమునకు నిధానము భోగిరాజు - వాసుకి. అందుకే మనం వాడుకలో "కోటికి పడగ నెత్తె" నందుము. అనగా కోటిధనము ఆర్జించెనను భావము. ధన నిధులు, నిక్షేపములు పాములచే రక్షింపబడుచుండునని సంప్రదాయము. భోగి అనగా బలిచక్రవర్తి అను అర్థము కలదు. అతడు మన సంస్కృతిలో స్థిర యశస్సును పొంది నిలిచినవాడు. రాక్షసుడయినను, అతడు గొప్పదాత. ప్రాణాంతకమని తెలిసియు, ఆడిన మాట తప్పజాలక, దానమొసగి, సర్వమును పోగొట్టుకుని విష్ణునిచే (వామనావతారమున) పాతాళలోకమున కణగ ద్రొక్కబడినవాడు. భోగము పోయినను నశించనట్టి దాతృత్వము, త్యాగనిరతి, ధర్మరక్షణ అతనికి శాశ్వత కీర్తి ప్రసాదించినవి. అతని భోగమునకు సద్వినియోగము కలిగినది. భోగము నశించిననూ అతనీనాటికీ భోగియే. అంతేకాదు. అతడు ధర్మము చేయుచూ, ధనకనకాదులను పంచుచూ రథమునెక్కి వీధుల వెంట వచ్చునట యీ నాటికీ. అతని రథమార్గములు ప్రతి గృహాంగణమునందు ముగ్గులు తీర్చబడి అతని రాకకు ఆహ్వానము పలుకును.

ఈ భోగి పర్వమందు మరియొక విశేషము కూడా కలదు. ఆచారములనుచు, సంప్రదాయములనుచూ, "భోగిమంటలు" వేయుదురు. దీని అంతరార్థము గమనార్హము. భోగము (ఐశ్వర్యము) అశాశ్వతము. ఐహికమైనది. ఎంత శ్రమపడి భద్రపరచిననూ ఐశ్వర్యము నశించక మానదు. దీని ప్రత్యక్షీకరణమే "భోగిమంటలు".

<u>సంక్రాంతి</u>: సూర్యుడు కర్మసాక్షి. ఇంతవరకు దక్షిణాభిముఖుడయిన సూర్యుడు ఉత్తరాభిముఖుడగును. సంక్రాంతి అనగా సంక్రమించుట. ఈ పర్వము పితృదేవతా ప్రీతికరమయినది. ఈనాడు పొంగలి వండుదురు. ఉత్తరాయణము పుణ్యకాలము. దక్షిణాయణము వెళ్ళి ఉత్తరాయణము ప్రవేశించిన తరువాత 20 ఘడియలు (2½ ఘడియలు = ఒక గంట) పుణ్యకాలము. అటులనే దక్షిణాయణము వచ్చునప్పుడు 20 ఘడియలు పుణ్యకాలము. ఉత్తరాయణమున స్వర్గద్వారములు తెరచుకుని యుండునని పూర్వీకుల విశ్వాసము. భీష్ముడు (మహాభారతమున) ఈ ఉత్తరాయణ పుణ్యకాలము కొరకు అంపశయ్యపై వేచియుండి, అటు పిమ్మట స్వర్గప్రాప్తి నొందెనని ప్రతీతి.

<u>కనుమ</u>, <u>ముక్కనుమ</u>: సంక్రాంతినాడు బలిచక్రవర్తి పాతాళమున కరిగెను. మరుసటి దినము 'కనుమ'. ఆనాడు ప్రయాణము చేయరాదని శాస్త్రము. "కనుమ నాడు కాకి అయినను కదలదు" అను సామెత యున్నది. ఆనాడు పశుపూజ చేయుదురు. గ్రామదేవతలకు పూజలు చేయుట కూడా కలదు.

<u>ముక్కనుమ</u>: ముక్కనుమకు ప్రత్యేకత యున్నట్లు కనబడదు. సంక్రాంతినాడు మాంసాదులు ముట్టరు ద్విజులు. ముక్కనుమ నాడు తీసుకుందురు.

ఏది ఎట్లున్ననూ సంక్రాంతి పర్వదినములు మన సంస్కృతిలో ప్రసిద్ధమయి, మన జాతి మనుగడకు మార్గదర్శకమై నిలచినవి. ఈ పండుగ ఇప్పటి "THANKSGIVING"నకు మారుపేరుగ అనవచ్చునేమో! వ్యవసాయ ఆధారమైనట్టి మనదేశమున ఈ సంక్రాంతి సమయములో పంటలు సమృద్ధిగా పండి, చేతిలో ధనముండి, ప్రజలు బంధు స్నేహితులతో కలిసి సంతోషముగా విందు వినోదములతో గడుపునట్టి సమయం.

* OUR CONTRIBUTOR: Mrs. Radhika Sastry lives in Randolph, NJ with her family. She is an Assistant Professor in Economics, at College of St. Elizabeth. They moved recently from Nashville, Tennessee. Very interested in cultural events.

ధనియ-వాదాలు

డ్రైవింగ్ లైసెన్సులు యిచ్చే అధికారికి కృతజ్ఞతలు చెబుతూ ఒక లేఖ వచ్చింది. అది ఎవరు రాశారంటే క్రితం రోజు పరీక్షలో నెగ్గని భార్య తాలూకు భర్త రాశాడు.

ఆచ్ఛాదనల్ని అనుమతించని దిగంబర సమాజం లిప్‌స్టిక్ వేసుకున్న కారణంగా ఒక సభ్యురాలిని తిరస్కరించిందట. ఔరా, మరీ చోద్యం!

అనుభవసారం

ఏడవ తరగతి కుర్రాళ్ళను క్రికెట్ ఆట గురించి వ్యాసం రాయమన్నారు క్లాసులో. ఓ కుర్రాడు ఐదు నిమిషాల కాగానే కాయితం మడిచి మాష్టారికిచ్చేసి గబగబా వెళ్ళిపోయాడు. మడత విప్పి చూస్తే అందులో ఇలా వుంది— "వాతావరణం సరిగా లేనందున ఆట వాయిదా వేయడమైనది"

### తొలివలపే

శంకర్ హుషారుగా ఈల వేసుకుంటూ తను అద్దెకుంటున్న గది గుమ్మం తలుపు తాళం తీయబోయి ఒక్కక్షణం ఆగాడు. "రోజులా లేదు. ఏదో మార్పు కనిపిస్తోంది. ఏమిటబ్బా" అని ఆలోచిస్తూనే ప్రక్క పోర్షన్ వైపు చూశాడు. అక్కడ రోజూ మామూలుగా గోడకి వ్రేలాడుతూ కనిపించే "టులెట్" బోర్డు కనిపించలేదు. రోజూ గడియ వేసుండే ఆ గుమ్మానికి వాళ్ళ తాళం వ్రేలాడుతోంది. "అంటే ప్రక్క పోర్షన్ ఎవరికో అద్దెకివ్వబడిందన్న మాట." అనుకుంటూ తన రూమ్ తాళం తీసి లోపలికి అడుగుపెట్టాడు. బియ్యం కడిగి పొయ్యిమీద పెట్టి నవలా పఠనంలో మునిగిపోయాడు.

శంకర్ స్వతహాగా ఊహాజీవి. చిన్నప్పటి నుంచీ ప్రతి చిన్న విషయాన్నీ ఎంతో అందంగా ఆలోచిస్తూ గడిపేవాడు. హైదరాబాద్‌లో ఒక ప్రైవేటు ఫర్మ్‌లో ఉద్యోగం రావటంతో చిన్న రూమ్ తీసుకుని వుంటున్నాడు. నవల మంచి రసకందాయంలో వుండగా అతని ముక్కుపుటాలకి మాడు వాసన బలంగా తగలటంతో తెప్పరిల్లి అన్నం పొయ్యిమీది నించి కిందికి దింపాడు.

ఇంతలో పక్కపోర్షన్‌లోంచి మాటలు వినబడుతున్నాయి. "రేపొక్కరోజూ కూడా సెలవు పెట్టరా అన్నాయ్! లేకపోతే నేనొక్కదాన్నే ఈ సామాన్లన్నీ సర్దలేక చచ్చిపోతాను" అంటోంది ఆమె. ఆ కంఠంలోని మాధుర్యం శంకర్‌ని ఆకర్షించింది. ఆ కంఠానికి తగిన ఆమె రూపాన్ని ఊహించుకుంటూ ఆ రాత్రి గడిపాడు.

ఉదయం నిద్రలేచి తన పనులు తాను చూసుకుంటున్నాడు శంకర్. పంపు దగ్గర్నించి నీళ్ళు తెస్తూ అనుకోకుండా పక్క పోర్షన్ వైపు చూశాడు. ఒక అందమైన అమ్మాయి-నవలా నాయికలా ఉంది సుమారు పద్దెనిమిదేళ్ళుంటాయి. గుమ్మంలోకూర్చుని కూరలు తరుగుతోంది. "అందమైనఆడపిల్ల ఏపని చేసినా ఆ అందంరెట్టింపవుతుంది" అని ఎక్కడో చదివినట్టు గుర్తొచ్చింది అతనికి. కానీ వెంటనే ఆ తన్మయత్వంలోంచి తేరుకున్నాడు. ఆమె ఒక్కసారితలెత్తితే చాలు నీళ్ళ బిందెతో దేభ్యంమొహంతో నిలబడి ఉన్న తను కనిపిస్తాడు. ఆ ఊహ రాగానీ అతడు చకాచకా తన గదివైపు నడిచాడు. అయినాశంకర్‌కి అనుక్షణంఆమె అందమైన రూపమేగుర్తొస్తోంది. కళ్ళల్లో మెదులుతోంది. రోజులు గడుస్తున్నాయి. కానీ ఆమె అందమైన రూపం అతని మనసులోంచి చెరిగిపోవటంలేదు. పంచదార అయిపోకపోయినా ఒకటి రెండు చెంచాలు అప్పు తీసుకోవటం దగ్గర్నించీ ఆఫీసూ, రూమూ తప్ప మరెక్కడికీ వెళ్ళకపోవటం దాకా ఎన్నో కొత్త అలవాట్లు చేసుకున్నాడు శంకర్. మొట్టమొదట ఒకసారి కరెంట్ ఫ్యూజ్ పోతే వెయ్యడం ద్వారా తనని తాను వాళ్ళన్నయ్యకి పరిచయం చేసుకున్నాడు. ఆమె మిత భాషి. కానీ అతను మాట్లాడుతుంటే నవ్వుతూఆసక్తిగావింటుందిపరిచయాలుమరి కొంచెంముందుకువెళ్ళాయి ఆమె అన్నయ్య ద్వారా నవలలు చేతులు మారాయి. అవసరమున్నా లేకపోయినా వాళ్ళు మార్కెట్‌కి వెళ్ళినప్పుడే తనూ వెళ్ళేవాడు. ఒకరోజు రాత్రి వాళ్ళన్నయ్య ఆమెతో అంటున్న మాటలు వినిపిస్తున్నాయి

"సాధ్యమైనంత త్వరగా వచ్చేస్తాలే. దేనికీ మొహమాటపడకు. ఏదైనా కావాలంటే పక్కన రూమ్‌లో ఉంటున్న అతన్ని అడిగి తెప్పించుకో"

"అలాగేలే దానికి నువ్వింత చెప్పాలా" అంటోందామె నవ్వుతూ.

మర్నాడు ఉదయం ఆమె తలంటుకుని వీధి వరండాలో నిల్చొని తల వెంట్రుకలు ఆరబెట్టుకుంటోంది. పాల ప్యాకెట్ తీసుకుని వస్తూ ఆమెని చూశాడు. ఆమె అతన్ని చూసి అలవోకగా నవ్వింది. శంకర్ మనసులో ఏదో తీయని అనుభూతి కలిగింది తను చదివిన ఎన్నో నవలలలోని హీరో హీరోయిన్ల పాత్రలు గుర్తొచ్చాయి. ప్రేమ ప్రారంభదశలో వున్నప్పుడు రచయిత(త్రు)లు వర్ణించే సంఘటనలన్నీ అతని కళ్ళముందు మెదులుతున్నాయి. అవన్నీ అతని జీవితంలో జరిగినట్లే అనిపిస్తోందతనికి.

ఆమె నవ్వటంతో అతను కొంచెం చొరవ తీసుకుని "నా దగ్గర ఓమంచి నవలుంది-ఇస్తాను.చదవండి. నేనూ రాత్రే చదివాను. చాలా బావుంది." అన్నాడు.

"ఇవ్వండి. నాకూ ఏం తోచటంలేదు. మా అన్నయ్య ఊరెళ్ళాడు- తెలుసుగా" అందామె నవ్వుతూ.

ఆ నవ్వులో, ఆ మాటల్లో అతనికి ఎన్నో అర్థాలు కనిపించాయి. వినిపించాయి ఆరోజు ఆఫీసుకి శెలవుపెట్టడానికి నిశ్చయించుకున్నాడు.

ఆ విషయం ఆమెకి తెలియాలనే పది దాటాక వెళ్ళి ఆ నవల ఇచ్చేసి పది నిమిషాలు కూర్చుని మాట్లాడి వచ్చేశాడు. ఆ రోజు అతనికి ఎంతో ఆనందంగా ఉంది. మాటిమాటికీ ఆమె నవ్వే గుర్తొస్తోంది. ఆ మాటల్లోని అర్థాల్ని వెదకటానికి అతడు శత విధాల ప్రయత్నిస్తున్నాడు. అలాగే ఆమె గురించి ఆలోచిస్తూ రెండు గంటలు గడిపాడు. భోజనం చేసి మంచం మీద నడుం వాల్చాడో లేదో తలుపు తట్టిన శబ్దం వినిపించింది. తలుపు తీశాడు. ఎదురుగా ఆమె అందాల అప్సరసలా నిలబడి ఉంది "ఒకసారి మా ఇంటికి వస్తారా. మీకో విషయం చెప్పాలి" అందామె. అలా అంటున్నప్పుడు ఆమెలో సిగ్గుని చూశాడతను "చుట్టూపక్కల ఇళ్ళ వాళ్ళందరూ పడుకున్నట్టున్నారు" అందామె కొంచెం గబగబా. "అలాగే. వస్తున్నాను పదండి" అన్నాడు ఆమెను అలా ఎక్కువసేపు నిలబెట్టటం ఇష్టంలేక. "మెల్లిగా శబ్దం చెయ్యకుండా రండి" అందామె వెళ్తూ. "అలాగే అలాగే" అన్నాడు శంకర్. తామిద్దరూ అలాంటి పరిస్థితిలో ఉండగా ఎవరయినా చూస్తే బావుండదు. ప్రేమ మొదటి అధ్యాయంలో ఉండగానే అందరికీ తెలిస్తే ఏం బావుంటుంది అనిపించిందతనికి. చొక్కా వేసుకుంటూ ఎన్నో విషయాలు ఆలోచించాడు. తను ఎంత అదృష్టవంతుడు! ఈ అమ్మాయికి అందంతో పాటు తెలివితేటలు కూడా ఉన్నాయి. అందుకే ఇన్నాళ్ళూ తన మీద ఎంత అనురాగమున్నా బయట పడకుండా ఎంతో జాగ్రత్తపడింది. అవకాశం కోసం ఎదురుచూసి వాళ్ళన్నయ్య ఊళ్ళోలేని సమయంలో ఎవరూ చూడకుండా తనని పిలిచి ఆ విషయం మాట్లాడాలనుకోవటం-నిజంగా ఆమె ఎంత బాగా ఆలోచించింది. ఇలా ఆలోచిస్తూనే శంకర్ వాళ్ళ పోర్షన్‌లోకి అడుగుపెట్టాడు. ఆమె అలాగే ఆతృతగా అతని రాక కోసం ఎదురుచూస్తూ నిలబడి ఉంది. ఆమె అతన్ని చూసింది. అతడు ఆమెని చూశాడు. ఆమె నుదుటి మీద స్వేద బిందువులు. పెదవులు వణుకుతున్నాయి.

ఆమె ఆ విషయం ఎలా చెప్పాలా అని తటపటాయిస్తోందని గ్రహించాడు శంకర్. ఎంతైనా ఆడదికదా. పైగా ఫస్ట్ ఎక్స్‌పీరియన్స్ తనకీ అది మొదటి అనుభవమే. అయినా తను మగవాడు.

"మీకో మాట చెప్పాలి. ఇక్కడ కాదు. ఇలా బెడ్ రూమ్‌లోకి రండి." అలా అంటున్నప్పుడు సిగ్గుగా ఆమె కళ్ళని పైకెత్తి అతని వైపు అదోలా చూడటం గమనించాడు. ఆమె ఆ మాట అని గది మూలకి మెల్లిగా నడిచి వెళ్ళింది. అతను బెడ్ రూమ్‌లోకి అడుగుపెట్టాడు.

వెనుక వచ్చిన ఆమె అతని చేతిలో కర్ర అందించి బెడ్ వైపు చూపిస్తూ "పా.... పాము" అంది. ఆమె నుదుటిమీద స్వేద బిందువులు. ఆమె పెదవులు వణుకుతున్నాయి.

బెడ్ మీద నిశ్చలంగా నిద్రపోతోంది పాము.

## సంక్రాంతి

నిరుపేద కుక్షిలో నిత్యాగ్నిహోత్రపు
మంటలా యవి! భోగిమంట లౌర!
పౌరుషారుణ రేఖ ప్రభవించు తొలిమేలు
కొలుపులా యవి! కోడికూత లౌర!
అయ్యవారికి దండమని మొకరిల్లెడి
విద్దెలా యవి! గంగిరెద్దు లౌర!
తలుపు మాటున దాగి వలపించు పూవింటి
తూపులా యవి! వాలుచూపు లౌర!

భోగిమంటలలో చలి బూదికాగ
ధైర్యసాహసమున లక్ష్మి తాండవింప
విద్యలకు వివేకమునకు విందుసేయు
కలికి ముద్దుల మకర సంక్రాంతి నేడు!

—ఎం.పి. జానుకవి



YOUTH FORUM

## TELUGU JYOTHI'S 20 QUESTIONS OF MONTH

K.V.Rao.*
FLUSHING, NY.

In this section every month Telugu Jyothi will present its readers with 20 interesting questions to match the readers' wits.
Readers are requested to contribute to this forum. Editor.

1. Which was the most popularly watched T.V.show (anecdote) in the world ?
2. What soup is served daily in the caffetaria of U.S.Congressmen in Washington ("Capital") ?
3. A very famous cine actor, who is also an excellent card player, won the famous dog, Lassie, from its owner in a poker game. Who is this actor ?
4. President of United States uses 'Air Force One' as his plane for his trips. Who uses 'Air Force Two' ?
5. Can you name few animals which do not drink water at all ?
6. The Liberty Bell, said to have rung during the first Independence day celebrations in 1776, cracked up later. Do you know when ?
7. Name one type of fish which do not have scales.
8. Name two countries which do not have free, wandering snakes.
9. Where is Collage Football Hall of Fame located ?
10. There were two separate years when USA had 3 separate Presidents in each of these two years. Can you name the two years and the names of the Presidents ?
11. The Lone Eagle is the nickname of one very famous man of USA. Do you know who that is ?
12. Did you ever notice how many times either "1" or "one" is written over both sides of a single dollar bill ?
13. When did India explode its first nuclear device ?
14. Which city in India has the highest population ?
15. Which is the world's largest airport ?
16. Where is the longest Runway located (for landing of aircraft) ?
17. Which country has the most land frontiers ?
18. Which is the most densely populated territory in the world ?
19. When were the first traffic lights installed and where ?
20. When were the first meter parking installed and where ? (ANSWERS: PP 20,21)

* our contribution: DR. K.V. Rao is a practicing Endrcconologist - Board of trustee of TFAS.


# DOCTORS & DENTISTS

ALWAYS WANTED TO OWN A COMPUTER TO MANAGE YOUR PRACTICE!

OUR MEDIPAX IS THE ANSWER, AT AN AFFORDABLE PRICE TO DO

* PATIENT BILLING, INSURANCE CLAIMS & CROSS-BILLING
* DAILY, MONTHLY & YEAR-TO-DATE FINANCIAL REPORTS
* STATISTICAL REPORTS BY PROCEDURES & DIAGNOSTICS
* AGING OF PATIENT BALANCES & A LOT LOT LOT MORE!!!

AT THE TOUCH OF A FINGER AND IS AS EASY AS "ABC" TO USE.

OR CUSTOMIZE MEDIPAX TO SUIT YOUR PRACTICE & SPECIALITY

WE GUARANTEE ON SITE SERVICE FOR OUR SOFTWARE.

MEDIPAX SOFTWARE RUNS ON THE POPULAR IBM MICRO COMPUTERS

FOR A FREE DEMONSTRATION AT YOUR PREMISES

CALL

201-287-3163 201-561-5491 201-787-6318

MICROPAX INC.,

101 RODAK CIRCLE, EDISON, NJ 08817

03845 0285

# K A M A L A   E N T E R P R I S E S

(Indian Groceries, Video Rentals & Jewelry)

251 FRENCH STREET (Near CHICKS INN) Rt. 27

**NEW BRUNSWICK, NJ 08901**

* One Stop Shopping For All Your Daily Grocery Needs
* One Dollar Charge Per Day For Any Movie
* One Of A Kind Jewelry To Satisfy Your Taste

**YOUR SATISFACTION IS OUR PRIME CONCERN**

* Fresh Vegetables
* Opening Day Sale of Jewelry & Groceries
* Latest Video Movies In Hindi And All The South Indian Languages
* Telugu & Hindi Records And Telugu Books For Rental
* Red Carpet Service
* Well Known PRIYA Pickles
* Quality Jewelry
* Indian Sweets & Munchies

$$$$$$$$$$$$$$$$$$.
**COMPETITIVE PRICES**
$$$$$$$$$$$$$$$$$$

******************
**COURTEOUS SERVICE**
******************

++++++++++++++++
**QUALITY SUPPLIES**
++++++++++++++++




Close to Middlesex and St. Peter's Hospitals, New Brunswick Rail Road Station North Brunswick, Somerset.

####################
**HOURS OF OPERATION**

**Mon - Fri. 11am- 8pm**
**Sat,Sun &**
**Holidays 11am - 8pm**
####################

**OPENING DAY SALE**

######################
**FOR FURTHER INFORMATION**

**CALL: MR. Y.S. MURTHY**

**(201) 246-8262**
######################

SRI KRISHNA' DIVINE ACTS ... Smt. Atluri Annapoornamma, Bridgewater, new jersey.
(From previous issue ... Translated from Telugu by Dr. Kidambi Raghunath, Piscataway, NJ)

Kamsa was worried for life as he started hearing about Srikrishna's daring acts. He sent a number of demons in disguise to bring the child to him attracting Him with sweets and toys. Krishna never paid attention to the toys and used to kill the demons as they tried to take him. The villagers wondered about these acts. The village was full with milk, food and vigor since Krishna arrived. Lord Indra tried to show the villagers Krishna is really the God. He pretended to be angry because Krishna stopped his worship and rained the stones on the villagers. Krishna lifted Govardhana hill on his little finger and saved the cowherds and the cows. He used to wake up early in the morning, take bath, release the cows from their anchors, carry the lunch bag and used to play the flute. The other cowherd boys joined Him quickly finishing the chores. They used to take the cows to the forest for grazing by playing throughout their journey. Krishna used to sing, dance and play the flute with utmost beauty. All His associates watched him with reverence and love. In the afternoons they ate lunch. Krishna used to eat it from everybody's plate. When they hesitated to share because it is touched by them, He said "When the God is in everyone's heart where is the difference?". Krishna's deeds cannot be described. They are a combination of divinity and love.

Once, Krishna suddenly ran towards a new he-calf and killed him by lifting him by the back legs and throwing him on the floor. The he-calf is dead shouting and suddenly the corpse turned into a demon. On another occasion, when a big crane started eating the cows, Krishna opened his big beak and tore the stomach and released the cows from his stomach. The brother of the demon-crane, Bakasura, got mad and disguised himself into a huge python and lay dead on the ground with his monstrous mouth wide open. The cowherd boys and the cows walked into his stomach thinking that it was a cave. Realising the danger, Krishna tore the cheeks and the stomach of the python and brought His friends to safety. The cows too came out happily. The villagers were very happy living with Krishna without any fear. Krishna thus became the darling of the village. His acts were designed to remove the ignorance and fear amongst the human beings. After all, His purpose is exactly that!!!!!! (More in the next issue)

భవిష్యత్ తీయనిదని అనుకుంటున్నా, గతాన్ని విస్మరించకు
వర్తమానంలో నీ కర్తవ్యాన్ని నిర్వర్తించు

FORGET NOT THE PAST, THOUGH THINKING ABOUT SWEET FUTURE, DO THY DUTY IN THE PRESENT


**SAVE TAXES**

CONSULT

**DAMA VENKAIAH**

FOR

- Tax Planning
- Accounting Services
- Tax Preparation
- Audit Representation
- IRA/KEOGH Plans
- Personal Financial Planning
- Deferred Annuities
- Tax Advantaged Investments
- Income Splitting Devices
- Estate Tax Planning

**FINANCIAL SERVICES**

**(212) 359-7384**

(212) 762-7173 01845 1284

LOW COST QUALITY TERM PLANS

$100,000 INSURANCE

| MALE AGE | NO CASH TERM | LEVEL PREMIUM CASH VALUE TERM Premium | Age 65 CASH |
|---|---|---|---|
| 25 | 121 | 443 | 161,000 |
| 30 | 124 | 513 | 105,000 |
| 35 | 129 | 649 | 75,000 |
| 40 | 164 | 992 | 72,000 |
| 45 | 245 | 1371 | 57,000 |

NO COST PERMANENT INSURANCE

*Pay only 7/8 years
*Have full protection all along
*Get 3 to 4 times money back at 65
*Annual Premium $942 and up.

call DAMA VENKAIAH, (718) 762-7173
(718) 961-3654

NORTHWESTERN MUTUAL LIFE
QUIET COMPANY, MILWAUKEE, WISCONSIN

అనుభూతి! మైకం పూర్తిగా తగ్గిన తర్వాత గాని నా ఉనికి నాకు తెలియలేదు. కళ్ళు నులుపుకుని చూశాను. అంతవరకు కలిగిన అనుభూతి, రాత్రి పరకాంతతో పొందిన కొన్ని క్షణాల సుఖం కలకాదన్న విషయం, మంచం మీద పడుకుని, నన్ను మాలతీ లతలా అల్లుకుపోయిన కన్నెపిల్లను చూసిన తర్వాత తెలుసుకున్నాను. ఆమె మంచి యౌవనంలో వుంది. మేలిమిబంగారు ఛాయ. పొందికగా ఉన్న అవయవపుపొంగులు— ఎంతటివారినైనా ఇట్టే ఆకర్షిస్తాయి. ఎర్ర రంగులో ఉన్న నేతచీర కట్టుకున్న ఆమె నేను కళ్ళు తెరవగానే సిగ్గుతో కళ్ళు మూసుకుంది. ఆ తర్వాత గప్పునలేచి బయటకు పరుగెత్తిపోబోయింది.

"ఆగు!" అన్నాను లేచి బట్టలు సర్దుకుంటూ.

బాపు గీసిన బొమ్మలా నిలబడిపోయింది.

ఎంత అందం!— ఎటువంటి సుందర విగ్రహం!!

గదిలోకి వచ్చి నా మంచం మీద పడుకుని నే చేసిన చీకటి తప్పుకు కారణభూతురాలైన ఆమెకు ఏ శిక్ష విధిస్తే న్యాయం!— ఆలోచించాను అసలు నన్నీ పరిస్థితిలోకి దించినవాడు ఆ మేస్త్రీ కదూ! ఇందులో ఆమె తప్పులేదు. ఆ లావణ్యాన్ని చూస్తుంటే దగ్గరగా తీసుకుని ఎర్రగా ఉన్న ఆమె లేత పెదాలను స్పృశించాలనిపించింది.... పరిస్థితుల ప్రభావం వలన ఒకసారి నేరం చేసిన దోషి మళ్ళీ అదే నేరం చేయటానికి వెనుకాడబోవచ్చు. కాని తెలియని మైకంలో చేసిన తప్పును మళ్ళీ చేయటానికి అంతరాత్మ అంగీకరించలేదు.

"ఇలారా!"

భయంతో మెల్లగా అడుగులో అడుగు వేసుకుంటూ నా ముందు వచ్చి నిలబడింది.

"నీ పేరు?"

"లచ్చి."

"ఊరు?"

"బొర్ర."

"అక్కడ నుంచి యిక్కడి కెందుకొచ్చావ్?"

"నాను యిక్కడే ఊడుస్తుంటా.

"నీకు తెలుగు తెలుసా?"

"మాము తెలుగోలమేనండి. మా అయ్య యిసాకపట్నం నుంచి ఎప్పుడో వచ్చి యిక్కడుండిపోనాడు" ఆమె నవ్వింది.

"సరే. యీవందరూపాయలు తీసుకుని చీర కొనుక్కో—" జేబులో నుంచి వందరూపాయల నోటు తీసి యివ్వబోయాను.

"అయ్యబాబో. నాకొద్దండి. డబ్బు తీనుకుంటే కొడ్తాదండి."

"ఎవరు—ఆ మేస్త్రీనా?"

ఆమె జవాబు చెప్పలేదు.

"ఫర్వాలేదు— యీ డబ్బు తీసుకో!" అంటూ బలవంతంగా ఆమె చేతిలో వంద రూపాయల నోటు పెట్టాను.

నోటు తీసుకుని మొలలో దోపి, రెండు చేతులు జోడించి నా కాళ్ళకు దండం పెట్టింది.

"నీకు ఎప్పుడైనా ఏదైనా అవసరముంటే మేస్త్రీ ద్వారా కబురు పంపించు.

అలాగేనని ఆమె తలూపుకుంటూ బయటకు వెళ్ళింది. ఆ తర్వాత నేను బ్రేక్‌ఫాస్ట్ తీసుకుని వర్క్‌స్పాట్‌కు బయల్దేరాను.

ఈ సంఘటన జరిగిన అయిదారు నెలలకే నాకు అక్కడ నుంచి విశాఖపట్నం బదిలీ అయింది. అప్పటి నుంచి ఈ ఊళ్ళోనే పని చేస్తున్నాను.

కథ చెప్పడం కొన్ని క్షణాలు ఆపి — రాఘవరావు, సూర్యనారాయణ వైపు చూసి అడిగాను - కథ ఎలా సాగుతోందని.

"ఎక్సెలెంట్ శర్మగారూ! ఎలాగైనా మీరు రచయిత. ఉన్నది లేనట్టు లేనిది వున్నట్లు చెప్పగల సమర్థులు ...అది సరే, ఆ తర్వాత?" సూర్యనారాయణ అడిగాడు.

"ఆ తర్వాత యింకేముంటుంది? - రామశర్మకు విశాఖపట్నం బదిలీ అయిపోయింది కదా!" అన్నాడు రాఘవరావు.

"ఆ కథ అంతటితో ముగియలేదు!" చెప్పాను నేను.

"అయితే కంటిన్యూ చేయి శర్మా!" రాఘవరావు కోరిందే తడవుగా మళ్ళీ కథ చెప్పడంలో లీనమైపోయాను.

"అరకు నుంచి విశాఖపట్నం చేరుకున్న తర్వాత ఆ లచ్చి భోగట్టా ఏమీ తెలియలేదు—ఎన్నోసార్లు రైళ్ళలో ప్రయాణం చేస్తూ కొంత మందితో పరిచయం ఏర్పరచుకుంటాం. అయితే కొన్ని గంటల తర్వాత గమ్యస్థానం చేరుకుంటాం. ఆ స్టేషన్లో దిగినతోడనే మనతో ప్రయాణం చేసిన వారిని మరిచిపోతాం అది సహజం. అలాగే లచ్చిని కూడా నేను పూర్తిగా మరచిపోయాను. ఈ మధ్య - అంటే ఒక నెల రోజుల క్రిందట చిత్ర విచిత్ర సంఘటనలు వినడంజరిగింది. మా పెద్దవాడు వాసు మీకు తెలుసు కదా! వాడికి ఇరవై ఏళ్ళు నిండాయి. బి. కామ్. ఫైనలియర్ చదువుతున్నాడు. కామ్‌గోయింగ్ ఫెలో. ఎక్కడికైనా బస్సులోనే పోతాడు గాని సైకిల్ మీద, స్కూటర్ మీద వెళ్లనే వెళ్ళడు.

ఒక ఆదివారంనాడు సైకిల్ తొక్కుతూ పీతమ్మ దారవైపుపోతూ దారిలో క్రింద పడ్డాడని, అలా పడినప్పుడు వాడి చేతిలో ఉన్న సంచినుంచి కొన్ని కోడిగ్రుడ్లు క్రిందకు దొర్లాయని—అది తన కళ్ళతో స్వయంగా చూసినట్టు మా ఆఫీసులో హెడ్ క్లార్కు చెప్పాడు. మా వాసు సైకిల్ మీద వెళ్ళడం, కోడిగ్రుడ్లు కొనడం యిదేదో మిస్టరీగా ఉందని తలచాను. ఆ తర్వాత ఒకరోజు హోటల్లో కాఫీత్రాగి బయటకు వస్తున్నప్పుడు ఎవరో ఒక అబ్బాయి వచ్చి "సారీ బ్రదర్, పుస్తకం తీసుకొని చాలా రోజులైంది. తిరిగి వెంటనే యివ్వలేకపోయాను. రిటర్న్డ్ విత్ థాంక్స్—" అంటూ ఇండియన్ హిస్టరీబుక్ వాసుచేతుల్లోపెట్టి పోయాడట. "నేను యివ్వలేదురా"అని చెబుతున్నా - "జోక్ చేయకు బ్రదర్" అంటూ గబగబా వెళ్ళిపోయాడట మా వాడిది కామర్స్. వాడికి హిస్టరీ సబ్జెక్టులేదు. నేనుఒకసారి డ్యూటీమీద అరకు వెళ్ళవలసివచ్చింది. పనిచూసుకుని అరకు నుంచి బొర్ర వెళ్ళి లచ్చిని గురించి విచారించాను లచ్చి ఇరవై సంవత్సరాల క్రిందట కొడుకు పుట్టగానే కన్ను మూసిందని. ఆ కొడుకు విశాఖపట్నంలో షెడ్యూల్డు కులాల సంఘం ఇచ్చిన గ్రాంటుతో బి.ఏ. చదువుతున్నాడని తెలుసుకున్న తరువాత ఈ మిస్టరీ ఎలా జరిగిందో అర్థంచేసుకున్నాను.... సూర్యనారాయణగారూ! ఆ లచ్చి కొడుకుని నేనింతవరకు చూడలేదు. వాడు బహుశా మావాసులాగ ఉండితీరాలి. వాడు యీ ఊళ్ళోనే బి.ఏ.చదువుతున్నాడు. మీరు లెక్చరర్ కదా! ఏ కాలేజీలో చదువుతున్నాడో భోగట్టా చేయండి!" అంటూ నా కథ ముగించాను.

"చాలా బాగుంది. తెలుగు సినిమాకు పనికివచ్చే కథ. ఈవిషయం ముందే తెలుస్తే మీ వాసుని, ఆ అబ్బాయిని పెట్టి- "రాజు-పేద" లాంటి సినిమా తీసేవాళ్ళం కదా!" అన్నాడు సూర్యనారాయణ.

"ఇప్పటికైనా మించిపోయేది లేదుగా" రాఘవరావు ఏదో ఆలోచనలో పడ్డాడు.

"ఇంతకీ అబ్బాయి పేరు తెలుసుకోలేదా?" సూర్యనారాయణ నావైపు తిరిగాడు.

"చెప్పడం మరిచాను- అబ్బాయి పేరు బోసు." చెప్పాను.

"నో ప్రాబ్లెమ్. ఒకటి రెండు రోజుల్లో ఆ అబ్బాయిని మీ దగ్గరకు తీసుకువచ్చే పూచీ నాది. ఓ. కే." అన్నాడు సూర్యనారాయణ.

"సరే లేవోయ్. ముందు అతను ఏ కాలేజీలో చదువుతున్నాడో తెలుసుకో. ఆ కుర్రాడిని యిక్కడకు తీసుకువచ్చే కంటే మనమే అక్కడకు వెళ్ళి కలుసుకుందాం. ఏమంటావ్ శర్మా?" రాఘవరావు అడిగాడు.

"దట్సాల్‌రైట్!"

"సరే, వర్షం కూడా తగ్గింది. నేను వెళ్తాను. మళ్ళీ ఆదివారం యీ కథ గురించి డిస్కస్ చేద్దాం." అంటూ రాఘవరావు లేచాడు.

నేను స్కూటర్ మీద యింటికి వచ్చాను.

* * *

ఆ మర్నాడు ఆఫీసునుంచి యింటికి వచ్చేసరికి శ్రీమతి ముసుగేసుకుని, దుప్పటి కప్పుకుని పడుకుంది.

"వంట్లో బాగులేదా?" అడిగాను.

జవాబు చెప్పలేదు.

"జరిగిందేవిటో చెప్పు. చెప్పకుండా ఎలా తెలుస్తుంది?" గట్టిగా అన్నాను.

"నే విన్నది నిజమేనా?" అడిగింది.

"ఏవిటది?"

"అరకు లోయ కథ" —ముసుగు తీసి తలపైకెత్తింది.

ఓ అదా! అందుకా యీ అలక...."

ఎవరు చెప్పారు?"

"కాంతం."

"అయితే నువ్వు నమ్మేశావ్! నేనెప్పుడైనా నీతో అబద్ధం చెప్పానా? మాట్లాడవేం. వాళ్ళేదో సినిమాకొక కథ రాయమన్నారు. కథ చెబితే థ్రిల్ ఉండదు. సస్పెన్సు ఉండదు. అసలు ఆ కథ బాగులేదు, మరో కథ ఆలోచించమంటారు.

అందుకని జరిగిన ఇన్సిడెంట్‌లా ఏదో ఒకటి అల్లిచెప్పాను. వాళ్ళు నిజమని నమ్మేశారు. శ్రీమతి కాంతానికి చెప్పి ఉంటారు. ఆవిడ వెంటనే పని కట్టుకువచ్చి నీ చెవిలో వేసింది".

"అయితే ఇదంతా మీ కల్పనా!" లేచి నిలబడింది.

"నేను రచయితనన్న సంగతి మర్చిపోయావా?"

"వెరీ సారీ అండి. అనవసరంగా మీ మనస్సు నొప్పించాను" అంది నన్ను వాటేసుకుంటూ.

"అవతల పిల్లలు రాగలరు. ఏవిటిది చిన్నపిల్లలా?"అనేసరికి ఆమె వంటింట్లోకి పరుగెత్తింది, కాఫీ తీసుకురావటానికి.

నిర్మాతలు సినిమా కథను జరిగిన కథలా చూపెట్టడానికి ప్రయత్నిస్తారు. జరిగిన కథను సినిమా కథగా చెప్పి శ్రీమతిని నమ్మించగలిగానన్న సంతృప్తితో ఆ రాత్రి హాయిగా నిద్రపోయాను.






## SOLUTION TO THE BIG PROBLEM: FROM DECEMBE (ISSUE : )

This problem is really a good mind-teaser. I am sure many of you would have tried and given up or got satisfied with some incorrect answer, until now. The boat has to make at least 14 trips before all of the bishops and cannibals go to the other side of the river safely !

Here is the solution :
Let us name the three bishops as A,B,C, while the cannibals as X,Y.Z. Let us say that X is the only cannibal who knows how to row the boat, apart from bishops.

Step 1 : X and Y go to the other side and X comes back.
Step 2 : X and Z go to the other side and X comes back again.
Now X and A or B or C can not go to the other side, because the moment they go to other side, the cannibals outnumber the bishop and kill him. So logically,
Step 3 is : And B go to the other side and A and Y have to come back.
Step 4 : Now C and X go to the other side and B and Z come back.
Step 5 : Now A and B go to the other side and send back the boat with X rowing the boat alone.
Step 6 and 7 : X will pick up Y go to the other side and leave him and come back to pick up Z !

.. .. ..

Easy solution : Pick 3 red and 3 black cards and ziggle with them until you will be able to make a reproducable correct answer. Then you will find the above method is the only correct method to get all the six fellows from one side to the other, given the two major conditions : namely only one cannibal knows the rowing and outnumbered bishops are killed by cannibals.




## BIG PROBLEM

